Date : 12-Nov-2009 Edition : Hyderabad Page No.: 24 Page Name: Back Page Size: 166.7 sq. cm

Sector: FMCG Circulation: 16836 AVE: Rs.4167.59 Frequency: Daily

Publication: Andhra Prabha Title: Allu Arjun music Video

# ఆంధ్రప్రభ



### '7అప్' విజేతలతో

## అల్లు అర్జున్ మ్యూజిక్ వీడియో

హైదరాబాద్, నవంబర్ 11 (కెఎన్ఎన్): 7అప్ కూల్‌డ్రింక్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన నృత్యపోటీల్లో అంతిమంగా విజేతలుగా ఏడుగురు అదృష్టవంతులను ఎంపిక చేశారు. బుధవారం తాజ్‌కృష్ణలో నిర్వహించిన ఫైనల్‌లో 20 మంది యువతీ, యువకులు వివిధ పాటలను నృత్య ప్రదర్శనలిచ్చారు. ఈ ఫైనల్ పోటీలకు న్యాయనిర్ణేతగా అల్లు అర్జున్ తదితరులు వ్యవహరించారు. కాగా అంతిమంగాగ విజేతలుగా అభినయ్ కుమార్ (కర్నూల్), ఎ.వెంకటేష్ (కర్నూలు), లిఖిత (వైజాగ్), మహేష్ (వరంగల్), నాని (రాజమండ్రి), నవ్య (నెల్లూరు), శివ్ కుమార్ (హైదరాబాద్)లు నిలిచారు. వీరిని ప్రశంసించిన అల్లు అర్జున్ వీరితో మ్యూజిక్ వీడియోను తీస్తున్నట్లు తెలిపారు. విజేతలుగా నిలవని వారు నిరాశకు గురి కావలసిన పని లేదని, తాను కూడా అనేక సార్లు నృత్యపోటీల్లో ఓడిపోయానని, అయితే మళ్లీ, మళ్లీ ప్రయత్నించాలని ప్రోత్సహించారు. రాష్ట్రంలోని తిరుపతి, వరంగల్, కరీంనగర్, హైదరాబాద్, నిజామాబాద్, నెల్లూరు, విజయవాడ, రాజమండ్రి, గుంటూర్, కర్నూల్, వైజాగ్, నల్గొండ, విజయనగరం పట్టణాల్లో గత నెల రోజులుగా 7అప్ ప్రమోషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా 19,749 మంది నృత్యం పట్ల ఆసక్తి కనబరిచారని, వీరిలో 3,583 మంది ఆడిషన్ కోసం తమ పేర్లను నమోదు చేసుకున్నారని పెప్సీ కో ఇండియా ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ ఫ్లేవర్స్ అల్పానా బైటస్ తెలిపారు.



© Andhra Prabha www.andhraprabha.com